## జన్యుమార్పిడి ఆవ పంటను కేంద్ర ప్రభుత్వం ఆపాలి!
## ఆహార పంటలలో జన్యుమార్పిడి ఆపడానికి చేతులు కలుపుదాం!

### ప్రజలకు రైతు స్వరాజ్య వేదిక పిలుపు

ఇక ఆవాలను వదులుకోవలసి వస్తుందా? ప్రతి రోజూ మన వంటలో ఆవాలు వాడతాం. ఆవకాయ తినని తెలుగు వాళ్ళుండరు. ఉత్తర భారతదేశంలో అతి ముఖ్యమైన నూనె ఆవ నూనె. బెంగాలీలు, ఒరియా వాళ్ళు ఆవాలు దంచి చేసిన పేస్ట్ వాడతారు, పంజాబీలకయితే "సర్సోన్ కాసాగ్" (ఆవ ఆకు) అతి ప్రియమైన వంటకం. ఇంత ముఖ్యమైన ఆహార పంటలో జన్యుమార్పిడి తీసుకు రావడానికి పెద్ద ప్రయత్నం జరుగుతోంది. సెప్టెంబర్‌లోనే దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చే ప్రమాదం ఉంది. అది జరిగితే ప్రకృతి సిద్ధమైన ఆవాలు ఇంక మనకు దొరక్క పోవచ్చు! కాబట్టి ఇది మనమందరం తెలుసుకోవలసిన విషయం, మన గొంతు గట్టిగా వినిపించవలసిన సమయం!

**బీటీ వంకాయను గుర్తు చేసుకుందాం:** బీటీ వంకాయ కథ మీకు గుర్తు వుండే వుంటుంది. 2009లో వంకాయలో జన్యు మార్పిడి చేసి బీటీ వంకాయను తీసుకు రావడానికి మోన్సాంటో కంపెనీ ప్రయత్నించినప్పుడు భారతదేశం నలుమూలల నుండి ప్రజలు

### మా ఆరోగ్యాలపై పరిశోధనలు చెయ్యద్దు!

ప్రకృతికి విరుద్ధంగా ఒక జీవజాతి నుండి జన్యువులు (జీన్స్) తీసుకుని మరొక జీవజాతిలోకి చొప్పించడం జన్యుమార్పిడి ప్రక్రియ. ఇటువంటి ఆహారం తిన్నందువలన ఆరోగ్యంపై ప్రభావం ఉండవచ్చు. జన్యుమార్పిడి పంట అయిన బిటి పత్తి చేలలో మేసిన గొర్రెలు చనిపోవడంతో, బీటీ పత్తి ఆకులను మేపవద్దని ప్రభుత్వమే హెచ్చరికలు జారీ చేసింది. మరి ఇప్పుడు జన్యు మార్పిడి ఆవ పంటను అనుమతిస్తే, ఆవ గింజలు, ఆకు, నూనె ఇవన్నీ ఆరగించే మనకు ఏమవుతుందో ప్రభుత్వం ఆలోచిస్తోందా?

మానవ ఆరోగ్యంపై ప్రభావం లేదని నిరూపించే పరీక్షలు చెయ్యాలని ప్రొ.పుష్ప భార్గవ వంటి సీనియర్ శాస్త్రవేత్తలు సూచించినా ఇప్పటి దాకా అటువంటి పరీక్షలను చెయ్యకుండానే మార్కెట్లోకి విడుదల చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో జన్యుమార్పిడి ఆహారంతోఎలకలపై జరిగిన పరిశోధనలలో లివర్, కిడ్నీ, గర్భధారణపై ప్రభావాలు, బరువు తగ్గిపోవడం, కాన్సర్ రావడం వంటివి కనిపించాయి. అయితే వీటిని లోతుగా పరిశీలించకుండా బయోటెక్ కంపెనీల వత్తిడితో కుదించిన పరీక్షలు మాత్రం జరుపుతున్నారు.

అంతే కాదు, ఒక జన్యుమార్పిడి ఆహార పంటను అనుమతించిన తర్వాత ఇది ఆగదు. మొక్కజొన్న, బియ్యం, గోధుమ, జొన్న, బెండ, ఆలూ, సోయా, ఇలా అన్ని ఆహార పంటలలో జన్యుమార్పిడి తీసుకు రావడానికి మోన్సాంటో వంటి కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. కాబట్టి మొదటిది ఆపడం అత్యవసరం!

**ఆహార పంటలలో జన్యు మార్పిడి వద్దే వద్దు!**

వ్యతిరేకించారు. వంకాయను విషపూరితం చెయ్యద్దన్నారు. అప్పటి కేంద్ర పర్యావరణ శాఖా మంత్రి జయరామ్ రమేష్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రజా సదస్సులలో శాస్త్రవేత్తలు, డాక్టర్లు, రైతు సంఘాలు, వినియోగదారులు అన్ని వర్గాల నుండి వ్యతిరేకత రావడంతో బిటి వంకాయను కేంద్ర ప్రభుత్వం నిరవధికంగా నిషేధించింది.

**రైతులకు నష్టంకానీ విత్తన కంపెనీలకు వేలకోట్లు:** జన్యు మార్పిడి ఆవ పంట ద్వారా రైతులకు ఏ మాత్రం లాభం లేదు. 40 ఏళ్ల క్రితం వెరైటీలతో పోల్చి ఉత్పాదకత పెరిగిందని తప్పుడు వాదన వినిపిస్తున్నారు. వాస్తవానికి ఇప్పుడు వున్న మెరుగైన హైబ్రిడ్లతో పోలిస్తే ఈ జన్యు మార్పిడి ఆవ ఉత్పాదకత తక్కువే! ఈ విత్తనాలలో మరొక ప్రత్యేకత నపుంసకత. ఇది ప్రక్క చేలలో వ్యాపించిందంటే మరింత సమస్యలు సృష్టిస్తుంది. అయితే ఈ విత్తనాలు మార్కెట్లోకి తెచ్చి ఇతర విత్తనాలను ఆపి వేసి వేల కోట్లు సంపాదించు కోవడానికి విత్తన కంపెనీలు రెడీగా వున్నాయి. ఈ వేల కోట్లు రైతుల జేబుల నుండే వస్తాయి.అంతే కాదు, ఈ విత్తనాలతో బాటు కలుపు మందులను విపరీతంగా అమ్మడానికి బేయర్ కంపెనీ సిద్ధం అవుతోంది.

**జన్యు మార్పిడి పంటలను వ్యతిరేకించడానికి మరిన్ని కారణాలు:**

మన ఆరోగ్యానికి ప్రమాదం, రైతులకు నష్టం - అంతే కాదు...

- ❖ పర్యావరణ పై ప్రభావం అనేక రకాలుగా ఉంటుంది. భూసారం తగ్గడం, తేనెటీగలు అంతరించడం, మొక్కలకు కొత్తరకమైన రోగాలు రావడం, కలుపు మొక్కలు విపరీతంగా పెరగడం, మొక్కలలో నపుంసకత్వం ఇటువంటి ప్రమాదాలు చాలానే.
- ❖ మన విత్తన వ్యవస్థ విదేశీ కంపెనీల చేతిలోకి వెళ్ళిపోవడం వలన మన ఆహార వ్యవస్థ పై సార్వభౌమత్వాన్ని కోల్పోతాం.
- ❖ జన్యు మార్పిడి పంటలపై సుప్రీం కోర్టు నియమించిన "శాస్త్రవేత్తల కమిటీ" ఇటువంటి పంటలపై క్షేత్ర పరీక్షలు కూడా మన దేశంలో అనుమతించకూడదని నివేదిక ఇచ్చింది. దానిని ప్రభుత్వం అమలు చెయ్యాలి.
- ❖ జన్యుమార్పిడి పంటల పై జరిపిన పరీక్షల సమాచారాన్ని రహస్యంగా వుంచు తున్నారు ఇది పరీక్షలలోఅనేక ఉల్లంఘనలను దాచడానికే. పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు పెట్టాలని సమాచార కమిషన్ అనేక తీర్పులు ఇచ్చింది.

**జన్యుమార్పిడి ఆహార పంటలను ఆపుదాం! మన రైతులను, ఆహార వ్యవస్థను కాపాడుదాం!**

**మీరూ పాల్గొనండి!**

- ❖ మీ మద్దతు తెలపడానికి ఈ నెంబరుకి 'మిస్డ్ కాల్' ఇవ్వండి: (044)3312-4242
- ❖ ఆన్లైన్ పిటిషన్ పై సంతకం చెయ్యండి: http://tinyurl.com/jutu78g/
- ❖ మీ మిత్రులతో, కుటుంబసభ్యులతో మిస్డ్ కాల్ మరియు ఆన్లైన్ పిటిషన్ గురించి చెప్పండి. ఫేస్ బుక్ ద్వారా ప్రచారం చెయ్యండి.
- ❖ మీరూ వాలంటీర్‌గా పాల్గొనండి! ఫోన్ లేదా మెసేజ్ చెయ్యండి:

నవీన్ (9160309301), కిరణ్ (9701705743)